

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## చీకట్లు తొలగి వెలుగులు నిండాలి : వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, జనవరి 12, ప్రభాతవార్త** భోగి సందర్భంగా జీవితంలో చీకట్లు తొలగి వెలుగులు నిండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం భోగి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు వారు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టాలన్నీ భోగి మంటల్లో కావలిపోయి కొత్త ఆనందాలు జీవితంలో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ భోగి ప్రజలకు అన్ని భాగ్యాలను అందించాలని, రేపటికి ఘనంగా స్వాగతం పలకాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భోగి మంటలు వేసి కొత్త శకానికి స్వాగతం పలకాలని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ప్రజలకు సుపరిపాలన అందుతుందని చెప్పారు.

## సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** తెలుగువారి పెద్ద పండుగ, ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ సంక్రాంతి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు మంత్రి నారాయణ తెలిపారు. తెలుగు వారి వారసత్వానికి, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు కలగజేసి ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరవతిని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మీ కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, జనవరి 12,ప్రభాతవార్త :** కలెక్టరేట్ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఒ .ఆనంద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో పంటలు బాగా పండి రైతులు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని , ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా సర్వతో ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ కార్తీక్ జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ శ్రీ కార్తీక్ సంక్రాంతి శుభాకాంక్షలుతెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు లభించి ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## జొన్నవాడ కామాక్షితాయికి 207 గ్రాములు
### బంగారు మంగళసూత్రం బహూకరణ





**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి ఎంఎంఆర్ గ్రూప్ అధినేత ఆల్లూరి మహేష్‌రెడ్డి, రాధిక దంపతులు ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీకామాక్షితాయి అమ్మవారికి 207 గ్రాములు విలువైన సరుడుతో కూడిన బంగారు మంగళసూత్రం భక్తితో సమర్పించారు. ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రదక్షణం చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిధులు గోత్రనామాలతో శ్రీమల్లికార్జునస్వామి వారికి సహస్రనామార్చన, పూజా, శ్రీకామాక్షితాయికి సహస్రనామార్చనపూజ, శ్రీకామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ,శ్రీలక్ష్మీగణపతి స్వామి వారికి, శ్రీసుబ్రమణ్యంస్వామి వారికి, అష్టోత్తరశతనామార్చన పూజలు, నిర్వహించారు. అతిధులను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శేషవస్త్రంతో సత్కరించారు. ప్రసాదాలు అందజేశారు.ఆలయ అర్చకులు వేదాశ్వరచనంచేశారు.ఈ ఆదూరు పూర్ణ చంద్రరావు తదితరులున్నారు.

## రవిచంద్రకి శుభాకాంక్షలు తెలిపిన రాఘవేంద్ర



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యుడు, మాజీ నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్రని ఆదివారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్నాయని నివాసం లో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ తరుణంలోనే నెల్లూరు సిటీలో రజక భవనం ఏర్పాటుకు స్థలం కావాలని ఆయనకు గంజాం విజ్ఞప్తి చేశారు. స్పందించిన బీద రవిచంద్ర విషయాన్ని పార్టీ పెద్దలు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రజక నాయకులు నెల్లూరు పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి గంధం అంకయ్య, మునుమూడి కిష్ణయ్య, భీమవరం వెంకటేశ్వర్లు, బొప్పరాజు వెంకటేశ్వర్లు, కొరుటూరు రవణమ్మ, పొదిలి మోహన, ప్రమోదు పాల్గొన్నారు.

## ఏటీ పండుగ ఏర్పాట్లు పరిశీలించిన వీబీఆర్
### భక్తులకు ఇబ్బందులు కలగకూడదు



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఏడాది జరిగే ఏటి పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకుంటారని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. ఈనెల 16న పెన్నా నది ఒడ్డున జరిగే ఏటి పండుగ ఏర్పాట్లను అధికారులతో కలిసి విజయ భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పండుగ కోసం వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల కోసం త్రాగునీరు, భక్తులకు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని పండుగ జరిగే ప్రాంతంలో చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి12ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 2276క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 70.720 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 350, ఎన్‌ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 2650, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.584 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## గ్రామాలలో రోడ్లన్నీ సిసిరోడ్లుగా మారుస్తాం : ఎమ్మెల్యే





**కావలి, జనవరి 12 ప్రభాతవార్త** గ్రామాలలో ఉన్న అన్ని మట్టిరోడ్లస్థానంలో త్వరలో సిసిరోడ్లుగా మారుస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలిరూరల్ మండలంలోని తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచాయితీలలో ఆదివారం పలు సిమెంటురోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రారంభమైన శంకుస్థాపనల కార్యక్రమం రాత్రివరకు కొనసాగింది. ప్రతిగ్రామంలో ఎమ్మెల్యే దగుమాటికి జనం నీరాజనం పలికారు. గజమాలలతో సత్కరించారు. దుశ్శాలువాలతో, పూలమాలలో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తుమ్మలపెంటరోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తానన్నారు. తుమ్మలపెంట గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానన్నారు. ఇకపై ఈ గ్రామబాధ్యత తనదేనన్నారు. గత వైసిపి ఐదేళ్లపాలన ఎంతో అధ్వాన్నంగా సాగిందని దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. గ్రామాల్లోని ప్రతిఇంటికి కుళాయిద్వారా నీరుఅందించేచేపట్టబోతున్నామన్నారు.ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇళ్లునిర్మించి ఇస్తామన్నా రు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులకు వరమని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే బోట్లకు మత్స్యకారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**శంకుస్థాపన చేసిన రోడ్లు ఇవే** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పలురోడ్లకు శంకుస్థాపనలు చేశారు. కొత్తసత్రం హరిజనవాడలో 10లక్షలు, చినరాముడుపాలెంలో 20లక్షలు, తుమ్మలపెంట పల్లిపాలెంలో 67.40లక్షల వ్యయంతో సిసిరోడ్లకు శంకుస్థాపనలు చేశారు. తుమ్మలపెంట బికెనాల్ నుండి బీచ్ రిసార్ట్‌వరకు 55లక్షలు, తుమ్మలపెంట పట్టపుపాలెంలో 42.60లక్షలు, నడింపల్లిలో 12.40లక్షలు, ఒట్టూరులో 25లక్షలు, వెంకటేశ్వరపురంలో 90లక్షల వ్యయంతో సిసిరోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ప్రతిచోట ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగుమాటి హామీ ఇచ్చారు. వెంకటేశ్వరపురంలో బోగి మంటలువేసి బోగి శుభాకాంక్షలు తెలిపారు. సిసిరోడ్లకు శంకుస్థాపనలు చేయడంతో ఆ గ్రామాల ప్రజల ఆనందాలకు అవధులు లేకుండాపోయాయి. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మాజీ మండల అధ్యక్షుడు నాయుడు రాంప్రసాద్, పాలడుగు రంగారావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, తహశీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ శ్రీదేవి, ఎపిఓ పెంచలమ్మ, పంచాయితీరాజ్ ఇఇ వేణుగోపాల్, డిఇ వెంకటేశ్వర్లు, ఎఇ సుబ్రహ్మణ్యం, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఆకస్మిక దాడులు : లక్షలాది రూపాయలు విలువ చేసే నకిలీ సిగరెట్లు స్వాధీనం








**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** నకిలీ కానిదేదీ అర్థం అంటూ ప్రతి దానిలోనూ కల్తీ, నకిలీ విచ్చలవిడిగా వస్తూనే ఉన్నాయి. ఆఖరుకు మనిషికి తీవ్రస్థాయిలో ఇబ్బంది కలిగించే సిగరెట్లు సైతం నకిలీ సిగరెట్లు దర్శనమిస్తున్నాయి. దీంతో మానవుని ఆరోగ్యంపై పెద్ద ఎత్తున దుమారం వస్తుంది. తాజాగా ఆదివారం విజిలెన్స్ అధికారులు జిల్లా విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు రాబడిన సమాచారంతో కోవూరులోని గటి కొరియర్స్‌పై ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీహార్ రాష్ట్రం పాట్నా నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నకిలీ సిగరెట్లు తయారు చేసి వాటిని నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్నట్లు ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు గుర్తించారు. జీటీపీఎల్ విమల్ అనే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఈ సిగరెట్లు గోల్డ్ ఫ్లాక్ , కింగ్స్ సైజ్, స్మాల్ సైజ్ బ్రాండ్లతో తయారై బీహార్ రాష్ట్రం పాట్నా నుంచి జిల్లాకు అక్రమ రవాణా సాగుతుంది. ఒకవైపు సిగరెట్లపై ధూమపానం ప్రాణానికి హానికరమని స్లోగన్ ఉంటున్నా దానిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం నకిలీ సిగరెట్లు కూడా అదే కోవలో రావడం గమనార్హం.

**పాట్నా టూ కోవూరు** బీహార్ రాష్ట్రం పాట్నాలో జీటీపీఎల్ విమల్ అనే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఈ సిగరెట్లు తయారై అక్కడి నుంచి కొరియర్స్ ద్వారా పలు ప్రాంతాలకు చేరుకుంటున్నాయని విజిలెన్స్ సీఐ ఎస్‌కే సుభాన్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాబడిన సమాచారం మేరకు విజిలెన్స్ తహసీల్దార్ కృష్ణప్రసాద్, విజిలెన్స్ ఏఈ వెంకటరెడ్డిలతో కలిసి కోవూరులోని ఇనమడుగు సెంటర్‌లో ఉన్న గటి కొరియర్స్‌పై ఆకస్మికంగా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సుమారు 47.50 లక్షలు విలువ చేసే 99 సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ బాక్సుల్లో ఒక లక్షా 18 వేల 800 సిగరెట్లు ఉన్నాయన్నారు. వీటిని బీహార్ రాష్ట్రం పాట్నా నుంచి నెల్లూరుకు కమల్ తివారీ అనే వ్యక్తి తీసుకుని తద్వారా వ్యాపారాలు చేస్తున్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. దీనికి సంబంధించి జగదీష్ అనే మేనేజర్ కూడా ఉన్నారన్నారు. వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నమని, వీటిని కోవూరు పోలీసులకు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా సీఐ తెలిపారు. ఈ మేరకు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ నకిలీ సిగరెట్లను గ్రామ రెవెన్యూ అధికారి శ్రీరాములు పర్యవేక్షణలో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నకిలీ సిగరెట్లు దర్శనమిచ్చాయనే వార్త కోవూరు ప్రాంతంలో దావానంలా వ్యాపించింది.

## నకిలీ సిగరెట్ల విక్రయ ముఠా పట్టివేత
### రూ.2 కోట్ల విలువ చేసే సరుకు స్వాధీనం



**నెల్లూరు క్రైమ్,జనవరి 12, ప్రభాతవార్త :** ప్రముఖ బ్రాండ్లకు చెందిన సిగరెట్లకు నకిలీలు తయారుచేసి విక్రయాలు జరుపుతున్న ముఠా సభ్యుడు ఒకరిని నెల్లూరు జిల్లా విజిలెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం నగరంలోని రామలింగాపురం సమీపంలో ఉన్న ఒక గోదాముతో పాటు నగర శివాలల్లోని ఇనమడుగు సెంటర్ వద్ద ఉన్న ఒక ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలోనూ సోదాలు నిర్వహించారు. రామలింగాపురం గోదాములో విక్రయాలు జరిపేందుకు సిద్ధంగా ఉంచిన ప్రముఖ బ్రాండ్లకు చెందిన రూ. 1,73,59,600 విలువచేసే సిగరెట్ ప్యాకెట్లను, ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో రూ. 47,52,000 విలువచేసే నకిలీ సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నగరానికి చెందిన కమల్ తివారి అనే వ్యక్తి గత కొంతకాలంగా ఉత్తరాది రాష్ట్రాల నుండి ఈ నకిలీ బ్రాండ్ సిగరెట్లు ఇక్కడకు తీసుకొచ్చి విక్రయాలు జరుగుతున్నాడని విజిలెన్స్ సిబ్బంది విచారణలో వెల్లడైంది. ఇక్కడ విక్రయాలు నిర్వహించేందుకు జగదీష్ అనే వ్యక్తిని మేనేజర్‌గా ఏర్పాటు చేసుకొని నెల్లూరు జిల్లా తో పాటు పక్క జిల్లాలకు కూడా ఈ నకిలీ సిగరెట్లను సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నామని, కమల్ తివారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని విచారిస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

## సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి



**నెల్లూరు,జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** సంక్రాంతి పండుగ సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ముందస్తుగా భోగి మంటలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి సంక్రాంతి పండుగ ఇది. ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలన్నారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ జిల్లా ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుక శుభాకాంక్షలు తెలుపుతూ, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని,ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్టైశ్వర్యాలు , సుఖసంతోషాలు సకల సౌభాగ్యాలు కలగజేసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ నెల్లూరు జిల్లాబిజినెస్ సెల్ అధ్యక్షులు దర్శి హరికృష్ణ, నెల్లూరు టీడీపీ కార్యాలయ ఆకర్యదర్శి ఉరందురు సురేంద్రబాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరక్టర్ జ్ఞానేంద్ర, 18వ డివిజన్ ఇన్‌ఛార్జీ నెల్లూరు మురళి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సేంద్ర, వేవర్స్ సెల్ నాయకులు ఆశేం సురేష్ , ఉయ్యాల మస్తానయ్య, పత్తిపాటి వెంగయ్య నాయుడు, గంగినేని రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి
### నారాయణలో సంక్రాంతి క్రీడా సంబరాలు



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, నిత్యం పని ఒత్తిడిలో సతమతమవుతున్న మహిళలు అప్పుడప్పుడు ఇటువంటి క్రీడా సంబరాల్లో పాల్గొనడం ద్వారా మానసికి ఉల్లాసం తో పాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక నారాయణ మెడికల్ కళాశాల మైదానంలో జరిగిన మహిళా శక్తి ఎన్‌టీం సంక్రాంతి క్రీడా సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి సంబరాలను ప్రారంభించారు. భోగి మంటలు, గంగిరెద్దుల నాట్యాలు, ఎడ్ల బండ్ల వినాస్యాలు అబ్బుర పరిచే రంగువల్లులతో నారాయణ క్రీడా మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ సంక్రాంతి క్రీడా సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించాయన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, వాటిని కొనసాగించాలని ఆమె సూచించారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఆమె బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, జనసేన మహిళ నాయకులు ,ఎన్‌టీ మహిళాశక్తి 28వ డివిజన్లకు చెందిన 450 మంది సభ్యులతో పాటు క్లస్టర్ ఇన్‌చార్జీలు రేవతి, విజయ శ్రీలక్ష్మి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హ్యాట్రిక్ కన్వీనర్‌గా రఘు



**బిట్రగుంట,జనవరి 12 ప్రభాతవార్త** బోగోలు మండలం వైసిపి కన్వీనర్‌గా మూడవసారి మద్దిబోయిన వీరరఘు నియమితులైనారు. ఈ మేరకు పార్టీ ఆది ష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బోగోలు మాజీ సర్పంచ్ తూపిరి పెంచలయ్య శిష్యుడుగా రాజకీయ ప్రవేశం చేసిన రఘు తొలిసారిగా 2017. 2022 మండల కన్వీనర్‌గా వున్నారు. 2025లో కూడా ఆయన పార్టీ కన్వి నర్‌గా నియమితులై హాట్రిక్ కన్వీనర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇయన గతంలో వైసీపి మండల యువత ఆధ్యక్షునిగాను, నాగులవరం సొసైటీ పర్చనల్ ఇన చార్జ్‌గా పనిచేశారు. మాజీ శాసన సభ్యుడు,కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రియ శిష్యుడుగా గుర్తింపు పోందాడు.తనకు మూడవ పర్యాయం పార్టీ కన్వీనర్ భాద్యతలు అప్పచెప్పినందుకు జిల్లా పార్టీ ఆధ్యక్షుడు కాకాణీ గోవర్ధన్ రెడ్డికి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియచేస్తూ మండలంలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేయండం జరుగుతుందన్నారు.

## జన్మభూమి సేవా కార్యక్రమాలతో రుణం తీర్చుకుంటాం



**బిట్రగుంట,జనవరి12 ప్రభాతవార్త** పుట్టిన ఊరు,పెరిగిన మండలంలలో సేవా కార్యక్ర మాలు చేపట్టి జన్మ భూమికి తమ రుణం తీర్చుకుంటామని బచ్చు అమరా చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ,ప్రవాస భారతీ యులు బచ్చు కృష్ణ కుమార్,సంజా దంపతులు పేర్కొన్నారు. బోగోలు మేజర్ పంచాయితీ లోని అక్కరాజు వారి కంటికలో ఆదివారం సందర్శించి తమ చిన్ననాటి తీపి జ్ఞాపకాలను,అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇప్పటికే తమ సోదరి స్వర్గీయ అమర పేరిట ఏర్పాటు చేసిన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోగోలు మండలం,అల్లూరు మండ లాలతో పాటు మహారాష్ట్రలోని షిరిడీ సంస్థానం ఆధీనంలో వున్న వైద్యశాలలో కోట్లాది రూపాయిలతో పలు వసతులు చేపట్టడం జరిగిందన్నారు. కొండబిట్రగుంటలో రూ.కోటీ యాభై లక్షల రూపాయిల వ్యయంతో అన్నదాన సత్రం,కార్యలయం పరిపాలనా భవనాన్ని నిర్మించి దేవాదాయ శా ఖకు అప్పగించామన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిని వీరిని గ్రామస్తులు ఘనంగా సత్కరించి తమ గ్రామంలో కూడా శ్రీరా మాలయాన్ని నిర్మాంచాలని కోరగా,తాము పూర్తి భాద్యతగా ఆలయం నిర్మించి ఇస్తామని వారు హామీ ఇచ్చారు. వీరి వెంట సాయి సేవకులు డాక్టర్ ఆనంద్ సాగర్, బచ్చు హరిబాబు తదితరులున్నారు.

## తిప్పలో నవోదయం 2.0 అవగాహనా సదస్సు



**బిట్రగుంట,జనవరి12ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాల తిప్ప మండలం,కప్పరాల తిప్ప బాపిస్టు చర్చినందు ఆదివారం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు నవోదయం 2.0 కార్యక్రమంలో బాగంగా గ్రామ పెద్దల సహకారంతో అవగాహనా సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా తయారీ,విక్రయాలు పూర్తిగా నిషిద్దమని,నిషేదిత వృత్తులకు గ్రామస్తులు దూరంగా వుండాలని సూచించారు. ప్రస్తుతం చట్టాలు చాల కఠినంగా వున్నాయని,అనవసరంగా కేసులలో ఇరుక్కోని జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. అంతకు ముందు మండలంలోని పలు గ్రామాలలో నాటుసారా తయారీ, విక్రయాలపై గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ జె.రమేష్,అసిస్టెంట్ ఏక్సైజ్‌ఎన్ఫోర్స్ మెంట్ సూపరిడెంట్ జగదీష్ రెడ్డి,కావలి,బుచ్చి, నెల్లూరు.2,కలిగిరి సిఐలు శ్రీనివాసులు,కిశోర్,ప్రసన్న లక్ష్మీ, జలీల్ ఖాన్,సిబ్బంది వున్నారు.

## వియస్‌యూలో క్రికెట్ టోర్నమెంట్



**వెంకటాచలం,జనవరి12,ప్రభాతవార్త** ఃవిక్రమశింహపురి కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్‌జోన్ అంతర్‌కళాశాల క్రికెట్‌టో ర్నమెంట్ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈటోర్నమెంట్‌లో జెబికళాశాల కావలి జట్టు విజేతలుగ నిలిచారు .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగ విసి విజయభాస్కర్‌రావు హాజరయ్యారు.ఆయన మాట్లాడుతు క్రీడలు విద్యార్దుల శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయ న్నారు.గెలుపోటములు సహజమని ప్రతివక్కరు తాము ఎంచుకున్న క్రీడలపై ప్రత్యేక శ్రద్ధవహిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చున్నారు.అంతర్ విశ్వవిద్యాలయాలక్రికెట్ టోర్నమెంటుల్లో తమసత్తా చాటారని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ విజయ,ప్రవీణ్‌కుమార్,టోర్నమెంట్ పరిశీలకుడు మనికంత పాల్గొన్నారు.

## స్ఫూర్తిప్రధాత స్వామివివేకానంద



**వరికుంటపాడు,జనవరి12,ప్రభాతవార్త**ఃనేటి యువతరానికి స్ఫూర్తిప్రధాత స్వామి వివేకానందని మండలంలోని గువ్వాడిగ్రామ యువత కొనియాడారు.స్వామి వివేకానంద జయంతి సందర్బంగయువజన దినోత్సవాన్ని పురుష్కరించుకొని ఆదివారం గువ్వాడి గ్రామ రామాలయంవద్ద స్వామి వివేకానంద చిత్రపటానికి యువకులు చిన్నారులు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్బంగ ఉపాద్యాయుడు తోడెందుల సుదాకర్ యువజన నాయకుడు యాదగిరి ప్రభాకర్‌రావు మాట్లాడుతు స్వామి వివేకానంద ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు.అపార విశ్వాసం అనంతశక్తి విజయసాధనకు మార్గాలుగ నిలుస్తాయని స్వామి వివేకానంద తెలియజేశారన్నారు. స్థానిక యువత కిరణ్,చన్నా రాయుడు,వంశి,కేషవ,సతీష్,రవీంద్ర లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీగోదావేవిసమేత వేంకటేశ్వరస్వామికి కళ్యాణోత్సవం



**వరికుంటపాడు,జనవరి12,ప్రభాతవార్తః** మండలకేంద్రమైన వరికుంటపాడులో వెలసియున్న శ్రీపద్మావతి శ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకొనిసోమవారం ఉదయం 9.30 గంటలకు శ్రీగోదాదేవి వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెంద్యాల సూర్యనారాయణ అమ్మాజి దంపతులు తెలిపారుఈకళ్యాణంలో పాల్గొనదలచి నటువంటి దంపతులు 9గంటలకల్లా ఆలయం వద్దకు చేరుకోవాలనిసూసించారు. మండలం,ప్రకాశంజిల్లా పా మూరు పరిశరప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చిఈకళ్యాణోత్సవంలో పాల్గొనాలని కోరారు .ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని ఆయల ధర్మకర్త పెంద్యాల సూర్యనారాయణ తెలిపారు.

## ఈతతో సంపూర్ణ ఆరోగ్యం



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** ఈతతో ప్రతి మానవునికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీనియర్ స్విమ్మర్ మునగా నాగేశ్వరరావు తెలిపారు. కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామం పెన్నానదిపై ఉన్న శివాలయం ప్రాంతంలో ఇటీవల కాలంలో విజయాలు, పదవులు పొందిన స్విమ్మర్స్‌కు ఆదివారం ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మూలం రమేష్‌కు, దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ కాంపిటీషన్ పోటీలో పతకాలు గెలుచుకున్న సీనియర్ ఈతగాడు హరి సింగ్, కోవూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన ఎన్. రమణారెడ్డి, సీపీఎం నగర కార్యదర్శిగా ఎన్నికైన కత్తి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన చెంగయ్యలకు భారీ స్థాయిలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్విమ్మర్స్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ఎటువంటి ఖర్చు లేని ఏకైక సాధనం ఈతేనని, దీని పట్ల ప్రతి ఒక్కరూ దృష్టి సారించి తమ ఆరోగ్యాన్ని ఘనసీయంగా మెరుగుపరుచుకోవాలన్నారు. 72 సంవత్సరాల వయస్సు పైబడిన హరి సింగ్ నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఆయన దృష్టి సారిస్తే ఈతలో పతకాలు ఆయన వెంట పరుగులు తీస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి ఈత పట్ల యువత మక్కువ చూపి తమ ఆరోగ్యాన్ని ఘనసీయంగా మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ పెంచలయ్య, ఎం. వెంకటేశ్వరరావు, ఎన్. వెంకటరమణారెడ్డి, జి. భాస్కర్‌రావు, శ్రీధర్‌రెడ్డి, ఎన్. వెంకటరామిరెడ్డి, సుధాకర్‌రాజు, రాజా, నారపనాయుడు, సుధాకర్ యాదవ్, రత్నయ్య, బాబురావు, వెంకటసుబ్బయ్య, నందకుమార్, లక్ష్మీకాంతం, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలకు భారీ స్థాయిలో శాలువా, పూలమాల వేసి ఘన సన్మానం నిర్వహించారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న చెన్ను అశోక్ రెడ్డి



**రాపూరు,జనవరి12ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యాత్వాన్ని ఆదివారం రాపూరు మండలానికి చెందిన యువనేత చెన్ను అశోక్ రెడ్డి తీసుకున్నారు. వెంకటగిరిలోని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నివాసంలో లక్ష రూపాయిలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని ఆయన తీసుకున్నారు. ఈ సందర్భంగా రాపూరు మండలానికి తోలి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న చెన్ను అశోక్ రెడ్డిని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మండలంలో మరింతగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు.వీరి వెంట రాపూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డిలు వున్నారు.

## కండలేరులో 56.304 టీయంసీల నిటిమట్టం



కండలేరుడ్యాం(రాపూరు),జనవరి12ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయానికి56.304 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 180 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 975 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ ద్వారా 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1095 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి



**దగదర్తి,జనవరి 12 ప్రభాతవార్త** మండల ప్రాంతమైన వెలుపాడు గ్రామంలోజనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో163స్వామి వివేకానంద జయంతిని జరుపుకున్నారు వివేకానంద స్వామి చిత్రపటానికి పూల మాల వేయడం జరిగిందిఈ సందర్భంగా జనత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వివేకానంద స్వామి జయంతిని పురస్కరించుకుని వెలుపోడు గ్రామంలోని గిరిజన కాలనీలో జనతా ఫౌండేషన్ సభ్యుడు సురేష్ సహకారంతో అందరికీ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో దాసరి ప్రసాద్ మాట్లాడుతూ వివేకానంద స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని యువత ప్రేరణ పొంది ఉన్నతమైన స్థితికి చేరుకోవడా నికిఉపయోగపడుతుంది. స్వామి వివేకానంద చికాగోలో చేసిన ప్రసంగం భారతదేశం యొక్క ఖ్యాతిని పెంచిందని స్వామి వివేకానంద జీవిత చరిత్రను విద్యార్థులు యువకులు తెలుసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో దాతగా వ్యవహరించిన సురేష్ పోలిచర్ల నరేంద్ర శివకుమార్ వెంకయ్య వెలుపోడు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నేడు కోనలో గోధా దేవి కళ్యాణం



**రావూరు,జనవరి12ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో సోమవారం బోగి పండుగను పురస్కరించుకోని గోధాదేవి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఉప కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా ఉదయం 9 గంటలకు గోధా దేవి క్షేత్రోత్సవం, అనంతరం 11 గంటలకు శ్రీ గోధా కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్న ట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి,అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పార్టీ అభివృద్ధికి సహకరించాలి



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ మండల సేవాదళ్ అధ్యక్షుడు గాజుల మల్లికార్జున రావును ఆదివారం వైసీపీ మండల కన్వీనర్ అయిన అత్తిపల్లి అనూప్‌రెడ్డి శాలువా, స్వీట్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి తమకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఈ సందర్భంగా అనూప్‌రెడ్డి.. మల్లికార్జు నరావును కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ యువ నాయకులు కార్తీక్, కిషోర్‌లు ఉన్నారు.

## నేడు శ్రీ గోదాదేవి కళ్యాణం

**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :**గోవూరు లోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో పుష్యమాస శుద్ధ పౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమ వారం ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదాదేవి కళ్యా ణం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థాన పునఃనిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి తెలి పారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రాతఃకాల మునే స్వామివారికి అభిషేక పూజలను నిర్వ హించడం జరుగుతుందని ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలు మాడిశెట్టి వెంకటరావు, జయంతి దంపతులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తారన్నారు.

## నేటి నుంచి ఆంజనేయ స్వామి దేవస్థానంలో వేడుకలు

కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీ రాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర ధనుర్మాసం సందర్భంగా ఈ నెల 13 నుంచి మూడు రో జుల పాటు స్వామివారికి ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆల య ప్రధాన అర్చకులు నాగరా జాచార్యులు తెలిపారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని ఆలయా న్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు భక్తులు వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న కమ్మ



అనంతసాగరం, జనవరి12,ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీ పిలుపుమేరకు రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అనంతసాగరం మండలం లక్కరాజుపల్లి యువనేత , నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్‌నాయుడు ఆదివారం తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈసందర్భంగా ప్రభా కర్‌నాయుడు మాట్లాడుతూ మండ లంలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి తనవంతుగా నిరంతరం శ్రమి స్తానని ప్రభాకర్ నాయుడు తెలిపారు. సోమశిల ఉత్తరకాలువ చైర్మెన్‌మెటుకూరుకృష్ణారెడ్డి, కొత్తపల్లి పంచా యతీ నాయకుడు చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, శాఖమూరి చంద్ర, సావాకార్తీక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



**ఉదయగిరి, జనవరి 12, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలో గల దుర్గంపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై శనివారం సాయంత్రం ఉదయగిరి సీఐ వెంకటరావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి 4 వేల నగదు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. పారిపోయిన వారిని త్వరగా పట్టుకుంటామన్నారు.

## కోడి పందాలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ వెంకటరావు



**ఉదయగిరి, జనవరి 12, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని సంక్రాంతి పండుగను పుర ష్కరిం చుకుని గ్రా మాలు, గ్రామ శివార్లు, ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూ దాలు నిర్వహించడం పూర్తిగా నిషేధ మని, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్స హించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ వెంకటరావు స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతీక, దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాలతో సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలని, కానీ కోడి పందాలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సం స్కృతి, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల జీవితాలను నాశం చేస్తాయన్నారు. ఎవరైనా కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయంలో పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అథోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 కు సమాచారం ఇవ్వవచ్చని, లేదా పోలీసులు తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మీ సహకారం మాత్రమే శాంతియుతమైన సమాజ నిర్మాణానికి పునాది అని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద



**కావలి, జనవరి12 ప్రభాతవార్త** స్వామి వివేకానంద యువతకు ఆదర్శ ప్రాయుడని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. ఆదివారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడారు. వివేకా నంద తన ఉత్సాహభరితమైన ప్రసంగాలతో యువతను ఆకట్టుకుని దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సాధనాశక్తిని వారిలో పెంపొందించారన్నారు. భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయంచేసి యువతను జాతీయ అభ్యున్నతి కోసం కృషిచేయాలని ప్రోత్సహించారన్నారు. యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్పవ్యక్తి వివేకానందుడు అన్నారు. ఆయన ఆశయసాధనకు యువత ముందుకు రావాలన్నారు. ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవాలను వారంరోజులపాటు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా కావలి, జలదంకి మండలాలలోని పలు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు, సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా సభ్యుడు కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఏవి హనుమకుమార్, పి.లోకేశ్వరరెడ్డి, పి.సాయికుమార్, బియస్ ప్రసాద్, ఎన్.సుభాష్, గాదిరెడ్డి మురళికృష్ణ, రోటరీక్లబ్ కార్యదర్శి మొగల్‌సలీం బేగ్, రెడ్‌క్రాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భోగిపండుగ శుభాకాంక్షలు తెలిపిన బుర్రా మధుసూదన్‌యాదవ్



**కందుకూరు, జనవరి 12, ప్రభాతవార్త** నియోజకవర్గ ప్రజలకు వైసీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. భోగి సంప్రదాయం ప్రకారం తెలుగు ప్రజల ఇళ్లలోగిళ్ళలను శుభ్రపరుచుకొని మామిడి ఆకులు, బంతిపూలతో కొత్త వస్తువులతో అలంకరించుకుంటారు. పాత వస్తువులను భోగి మంటలకు సమర్పించి కొత్త శకాన్ని ప్రారంబి.స్తారు. భోగి వెలుగులు భోగభాగ్యాలు ప్రతి ఇంటిలో నిండాలని బుర్రా మధుసూదన్‌యాదవ్ ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో స్వామి వివేకానంద 162వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు స్థానిక తెలుగు దేశం నాయకులు దొడ్ల కోదండరా మిరెడ్డి ,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీతిప్పావర్జ్జల నరసింహామూ ర్తి,సామాజిక సమరసత వేదిక కన్వీనర్ ఇనుగూరు సుబ్బారావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్,ప్రిన్సిపల్ సురేఖ ఉపాధ్యాయులు తలిదండ్రులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి మాల అలంకరణ చేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీదర్ మాట్లాడుతు స్వామి వివేకానంద ఎందరికో స్ఫూర్తి వంతులని యువతకు దిక్సూచిగా నిలిచి దేశ స్వాతంత్రం తేవడానికి సమరయోధులుగా నిలిచారని అన్నారు.స్వామి వివేకానంద జయంతిని యువత స్ఫూర్తిగా జరుపుకుంటుందనిఅన్నారు. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు జాతీయ చిహ్నాలపోటీ, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి అతిధుల చేతిమీదుగా అందజేశారు.

## కోడిపందాలు,పేకాట ఆడితే చర్యలు తప్పవు



సీతారామపురం జనవరి 12 ప్రభాతవార్త సీతారామపురం మండలంలోని ప్రజలందరికి ఎస్ఐ కృష్ణారెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతు సంక్రాంతి పండుగను పం దుగ వాతావరణంలో జరుపుకోవాలని ఎవ్వరు కూడా కోడిపందాెలు,పేకాటలు, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.

## ఉపాధ్యాయ వర్గానికి, సమాజానికి సేవచేసిన స్వర్గీయ వెంకటరత్నం



**కావలి, జనవరి12 ప్రభాతవార్త** ఉపాధ్యాయ వర్గానికి, సమాజానికి సేవ చేసిన దివంగతనేత మైనేని వెంకటర త్నమని పలువురు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) కావలి డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఐహెచ్‌ఎల్ ప్రసాద్ అధ్యక్షతన మైనేని వెంకటరత్నం వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐక్యఉపాధ్యాయ పత్రికద్వారా ఆయన ఎంతో సేవచేశారన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ గౌరవాద్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కలిగిరి మండల జిల్లా కౌన్సిలర్ గాదిరెడ్డి మురళికృష్ణ, కావలి రూరల్ మండల అద్యక్షుడు షేక్.ముజీబ్, ప్రధానకార్యదర్శి జి.వేణుగోపాల్, సీనియర్ యూటిఎఫ్ నాయకులు ఎస్.రామకృష్ణ, పఠాన్ ఇస్మాయిల్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రిజ్వాన్‌కు డాక్టరేట్ లభించడంతో పలువురి సత్కారం



కావలి, జనవరి12 ప్రభాతవార్త కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ అ ద్యాపకులు షేక్.రిజ్వాన్‌కు చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటి డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆయన చేసిన పరిశోధనకు డాక్టరేట్‌ను అంద చేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ భవనంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవఅద్యక్షులు షేక్.ఖాదర్‌బాష అద్యక్షతన, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటి అద్యక్షులు మొగల్ సలీంబేగ్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టరేట్ పొందిన రిజ్వాన్‌ను ఘనంగా సత్కరించారు. కావలి డీఎస్పీ పి.శ్రీధర్, రెడ్‌క్రాస్ కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, పద్మావతి, మహబూబ్‌బాష, మాజీ కౌన్సిలర్ నవాజ్‌ఖాన్, విశ్రాంత అధ్యాపకులు ప్రసాద్‌రావు, హ్యాపీ సేవాసంస్థ ఘనీబాష, లాయన్ నాగేంద్ర, జామియా మసీద్ అద్యక్షుడు షేక్.రషీద్ ఇర్షాద్, జెవివి కార్యదర్శి జె.మురళికృష్ణ, షానవాజ్, తదితరులు రిజ్వాన్‌ను ఘనంగా దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించి ఆయన ప్రతిభాపాటవాలను కొనియాడారు.

## ఏ పీ ఎన్ జీ జీ ఓస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు,జనవరి12,ప్రభాతవార్త – కలెక్టరేట్** : జిల్లా ఎన్ జీ జీ ఓస్ అసోసి యేషన్ భవ నం దర్గామిట్ట నెల్లూరులో నెల్లూరు నగర శాఖ క్యాలెండర్‌ను, ఆవిష్కరించడం జరి గి ంది, ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను ప్రభుత్వం శనివారం విడుదల చేయడములో ముఖ్య భూమిక పోషించిన ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ కె.వి.శివారెడ్డి , కామ్రేడ్ అలపర్తి విద్యా సాగర్‌కి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియచేసారు. ఇంకా ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలపై రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దృష్టి సారించాలని కోరారు. నెల్లూరు నగరశాఖ 2025 సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావులు ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని స్థాయిల ఉద్యోగులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ కోశాధికారి ప్రసాద్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య, ఉపాధ్యక్షులు కరుణమ్మ, కృష్ణం రాజు, కిరణ్, సతీష్ బా బు, సంయుక్త కార్యదర్శులు గిరిధర్ విజయకుమార్, రాజేంద్ర ప్రసాద్, కృష్ణకుమార్, సువర్ణ, మహిళా సం ఘం అధ్యక్షులు చిన్నమ్మ,నెల్లూరు నగర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి కార్యదర్శిమార్కండేయులు, అసోసియేట్ అధ్యక్షులు స్వర్ణలత, లక్ష్మి, వెంకటేశ్వరి మధు, షంషుద్దీన్, సురేష్, చెంచయ్య, మల్లిఖార్జున, పాల్గొన్నారు.

## గండిపాలెం గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం






**ముత్తుకూరు, జనవరి 12, ప్రభాతవార్త** : గండి పాలెం గురుకుల పాఠశాలలో 2000 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యా ర్థులంతా కలిసి నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి కమ్యూనిటీ హాల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల రజితోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. పాతికేళ్ల తర్వాత కలసిన పూర్వ విద్యార్థు లం తా ఆపాత మధుర స్మృతులను నెమరు వేసుకు న్నారు. నాటి తమ అల్లరి గురువుల కట్టుబాట్లు అప్పటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. నాడు తమకు చదువు నేర్పిన గురువులను వేదిక పైకి తీసుకువచ్చి సన్మానించారు. తాము ఈ స్థాయికి ఎదిగేందుకు తోడ్పడిన గండిపాలెం గురుకులాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చారు. గండిపాలెం గురుకులంలో నేటి విద్యార్థులకు అవసరమైన వసతులు ఇతర సదుపా యాలను కలుగజేసేందుకు తోడ్పాటు అందిస్తామన్నారు.

## ఢాకు మహారాజ్ సినిమా రిలీజ్ ర్యాలీ

**వింజమూరు,జనవరి12,ప్రభాతవార్త:** నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియే షన్ అధ్యక్షుడు షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో వింజమూరులోని పాత బసా ్టండ్ సెంటర్ నుండి లక్ష్మీప్రియ థియే టర్ వరకు డాకు మహారాజ్ మూవీ రిలీజ్ సంద ర్భంగా నిర్వ హించిన ర్యాలీలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్లసురేష్ పాల్గొని థియేటర్ ప్రాంగణం లో బాలయ్య బాబు ఫ్యాన్స్‌తో కలిసి కేక్ ను కట్‌చేసి అభిమా నులకు పంచిపెట్టారు. అనంతరం థియేట ర్‌లో అభిమానులు, ప్రేక్షకులతో పాటు కూర్చొని మూవీని తిలకిం చారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మండల కూటమి నాయ కులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



## కోడిపందాలపై దాడి

**వింజమూరు, జనవరి12,ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు అటవీ ప్రదేశంలో కోడిపందాల ఆటపై వింజమూరు ఎస్ఐ వీర్రప్రతాప్ తమ సిబ్బందితో కలిసి ఆది వారం దాడి చేశారు. ఈ దాడిలో 7మందిని అదులోకి తీసుకు న్నారు. 5కోడిపుంజులు, 26,050రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడిలో సిబ్బ ంది మాధవరావ్, రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఘనంగా యల్లాప్రగడ జయంతి

**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త–వైద్యం** : నగరంలోని స్థానిక పొగతోట లోని మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణంలో కమ్యూనిటీ పారా మెడిక్స అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫే ర్(పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో డాక్టర్ యల్లాప్రగడ సుబ్బా రావు 130వ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పీహెచ్‌పీ అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య అధ్యక్షత వహించారు. జనరల్ లాప్రోస్కోపిక్ అండ్ ఎండోస్కోపిక్ సర్జన్ డాక్టర్ మాదాల వెంకట తరుణ్ డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావుచిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడుతూ నవయుగ, ధన్వంతరి, పరిశోధన శీలి డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఎన్నో పరిశోధనలు నిర ్వహించారని అన్నారు. ఆ మహోన్నత వ్యక్తి జన్మదినాన్ని మా హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రపంచంలో ఎన్నో వైవిద్య పరిశోధనలు చేసిన గొప్ప శాస్త్రవేత్త, వైద్యుడు సుబ్బారావు అని, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో 1895జనవరి 12న జన్మించిన ఎల్లాప్రగడ సుబ్బా రావు కనిపెట్టిన ఆరోమైసిన్, పోలిక్ యాసిడ్, హెట్రజాన్ వంటి ఔషదాలు ఈరోజుకి ప్రపంచ మానవాళికి ఉపయోగకరమన్నారు. నేటి వైద్య రంగంలోని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ వెంకట తరుణ్ ని జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాలువా, పూల మొక్కతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామ దాసు, చిట్లూరి వీరయ్య, నరసాపురం ప్రసాద్ పాల్గొన్నారు.



## అనాధలకు దుస్తులు అందజేసిన డీఎంహెచ్‌ఓ సుజాత

**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త** ;నగరంలోని వనంతోపు సెంటర్‌లో ఉన్న జనహిత వాత్సల్య చిన్నారుల వృద్ధు లాశ్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డాక్టర్ వంగల సుజాత చేతుల మీదుగా అనాధ పిల్లలకు సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని పిల్లలకు అక్షిం తలు వేసి ఆశీర్వదిస్తూ కొత్త దుస్తులను అందించారు. అనంత రం కంటికి రెప్పలా కాపాడు కుంటూ వస్తున్న జనహిత వాత్సల్య ఆశ్రమం ఆయాలు, సిబ్బందికి వారణాసి శేషగిరిరావు రిటైర్డ్ జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ మంచి చీరలు అందజేయడం జరిగింది. రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జీవీ పుల్లారెడ్డి వారి సోదరులు రిటైర్డ్ డీఈ జీవీ రామిరెడ్డి గారిచే కేక్ కట్ చేసి పిల్లలకు అందజేయడం జరిగింది. సంక్రాంతి పండుగ పిండి వంటకాలను అరెసెలను ప్రభుత్వ ఉపాధ్యాయులు సురేష్ వారి కుటుంబ సభ్యులు పిల్లలకు అందజేయడం జరిగింది. జన హిత వాత్సల్య ఆశ్రమంలోని పిల్లలను గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న వాత్సల్య యాజమాన్యం సేవలను, మానవసేవయే మాధవ సేవ గ్రూపు సభ్యులు వాత్సల్య పిల్లలకు అందిస్తున్న సహకారాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత కొనియాడారు. ప్రతి కార్యక్రమలో సహకరిస్తున్న మానవసేవే మాధవ సేవ టీం సభ్యులందరికి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు ధన్యవాదాలు తెలియజేశారు. వాత్సల్య ఆశ్రమానికి విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాతని మానవసేవయే మాధవ సేవ టీం సభ్యులందరిని సేవా టీం నిర్వాహకులు పరిమళ, ప్రపుల్లా, అరుణా రాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు అరవ పరిమళ, ఆర్.ఇందిరా, రిటైర్డ్ సీహెచ్‌ఓ జీవీ పుల్లారెడ్డి, రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్, వారణాసి శేషగిరిరావు, రిటైర్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్, కల్పం శ్రీనివాసులు, రిటైర్డ్ అకౌంటెంట్ ఖాదర్ మస్తాన్, రిటైర్డ్ సీహెచ్‌ఓ పీపుల్లా రిటైర్డ్ పీహెచ్‌ఎన్, జి.బ్రహ్మారెడ్డి, హెచ్‌ఓ శేషగిరిరావు, సీనియర్ అసిస్టెంట్, అరుణ రాణి, పీహెచ్‌ఎన్ , జలీల్ అహ్మద్, హెల్త్ అసిస్టెంట్, సీహెచ్ సుప్రియ, ఆర్టీసీ ఫార్మసిస్ట్, ఎస్.పద్మిని, కోట పద్మ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్, మాధవ హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి నిరంతర విద్యుత్



**– గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి**

**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త–వైద్యం :** సంక్రాంతి సందుగల వేళ నిరంతర, మెరుగైన విద్యుత్ సరఫరా వినియోగదారులకు ఇవ్వాలని విద్యుత్ శాఖ నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ వి.విజయన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నగరంలోని విద్యుత్ భవన్‌లో వి.విజయన్ మాట్లాడుతూ విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లకు సమీపంలో గాలి పటాలు ఎగురవేసేటప్పుడు పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందడి వేళ హుషారుతో ఉరకలు వేసే చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తుంటారని, ఈ క్రమంలో సమీపంలోని విద్యుత్ తీగలు, ట్రాన్స్ ఫార్మర్లకు తగిలి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఖాళీ ప్రదేశాలలో గాలి పటాలు ఎగురవేయడం శ్రేయస్కరమన్నారు. ముఖ్యంగా ఎత్తైన భవంతులు పై నుంచి గాలిపటాలు ఎగురవేసే సమయాల్లో సైతం సమీపంలోని విద్యుత్ వైర్లకు, ట్రాన్స్ ఫార్మర్లకు తగిలి ప్రమాదాలకు తావిచ్చే అవకాశం ఉన్నందున పిల్లలు తాలూకు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఒక క్షణం ఆలోచించాలన్నారు. అప్రమత్తంతో కూడిన ముందస్తు జాగ్రత్తలతో పిల్లలకు రక్షణగా ఉండాల్సి న అవసరం ఉందన్నారు. ప్రమాదరహిత విద్యుత్ సేవలతో వినియోగదారులకు సౌలభ్యకర వాతావరణాన్ని అందించడంలో ప్రజలు తగిన తోడ్పాటుతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగులు వినియోగదారులు, రైతులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది, జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, మంచి ఆరోగ్యాన్ని, అష్టైశ్వర్యాలను, సుఖసంతోషాలను ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## శ్రీపొట్టిశ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో పకడ్బందీగా ఎన్‌సిసి పరీక్ష



**కావలి రూరల్, జనవరి12 ప్రభాతవార్త** : కావలి పట్టణంలోని శ్రీపొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నతపాఠశాలనందు ఆదివారం 10 ఆంధ్ర నావెల్‌యూనిట్‌కు సంబంధించి 2023-25కి వార్షిక పరీక్షలు, 10ఆంధ్రనావెల్ యూనిట్ కమాం డింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ బాలాజిగణేష్ గోదం గవే ఆదేశాలననుసరించి పకడ్బందీగా నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలకు కావలి వెంగళరావునగర్ శ్రీపొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నతపాఠశాల, కావలి 8వ వార్డు పురపాలక ఉన్నతపాఠశాల, అల్లూరు ఆర్‌కెజెసి, యిస్కపల్లి జెడ్పీహెచ్ హైస్కూల్, ఒట్టూరు ఆదర్శపాఠశాలనుండి మొత్తం 188మంది క్యాండెట్స్ హాజరయ్యారు. ఈ పరీక్షలో డ్రిల్ మరియు రాతపరీక్షలు నిర్వహించడ జరిగింది. 2 సంవత్సరాలు నేర్చుకు న్నటువంటి విషయాలలో ఎంతమేర క్యాండెట్స్ నేర్చుకున్నారో పరీక్షించడ జరిగింది. డ్రిల్ ప్రాక్టీస్‌ను పి.ఐ సిబ్బంది శివప్రసాద్, రంజన్‌లు నిర్వహించడం జరిగింది. రాతపరీక్షను ఏఎన్‌ఓలు విద్యాసాగర్, మస్తాన్, కొండారెడ్డి, కేర్‌టేకర్స్ కిరణ్, మల్లికార్జునలు నిర్వహించారు. ఈ పరీక్షలకు పరిశీలకులుగా 10 ఆంధ్రనావెల్ యూనిట్ సూపరిండెంట్ జియస్.ముకుంద్ నిర్వహించడం జరిగింది. పరీక్షలు ప్రారంభసమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యాల్ హయ్యాం క్యాండెట్స్‌కు పరీక్షలు ఎలా వ్రాయాలో సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. పరీక్షలు అనంతర థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడారు. ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణను అలవాటుచేసుకుని భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నా విజయం సాధించాలని తెలిపారు. అనంతరం అందరికి భోజనవసతిని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి సిబ్బంది సాయి, పాఠశాల బోధనేతర సిబ్బంది, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలి



**కావలి, జనవరి12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలని, ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కావలి పట్టణం ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే దగుమాటి పూలమాలలువేసి నివాళులర్పించారు. యువకులు ప్రతిఒక్కరూ వివేకా నంద బోధనలను తెలుసుకోవాలన్నారు. ఆయన మార్గమే ఎంతో శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కందుకూరి వెంకటసత్యనారాయణ, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, బిజెపినేత, జిల్లా టెలికామ్ అడ్వైజరింగ్ కమిటి సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మాన ందం, ఎస్సీమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతారంగారెడ్డి, జియస్‌టి మండలి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళికృష్ణ, కిసాన్ మోర్చ అధ్యక్షుడు తూమాటి తిరుపతిస్వామి, మాజీ మండలఅధ్యక్షుడు నాయుడు రాంప్రసాద్, మట్టా మల్లికార్జున, మోడరన్‌స్టోర్స్ నరసింహారావు, రైతుబజార్ నారా మాలకొండయ్యనాయుడు, బచ్చు వీరాస్వామి, ప్రాసప్రవీణ అన్నదాత మణి, ఎం.మాలకొండారెడ్డి, దేవకుమార్‌మాదిగ్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోగి పండుగ నేడే

**వింజమూరు, జనవరి12,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో జరుపుకునే అతి పెద్ద పండుగలో సంక్రాంతి పండుగ ఒకటి. ఈపండుగ భోగి, మకర సం క్రాంతి, కనుమ ముక్కను అనే పండు గలుగా జరుపుకుంటూ ఉంటారు. మొదటి పండుగ భోగి , ఈ భోగి భుగ్ అనే సంస్కృత పదం నుండి వచ్చిందంటారు. బుగ్ అంటే భోగం, . పురాణాల ప్రకారం గోదాదేవి మహావిష్ణు దేవునిలో ఐక్యం చెంది భోగాలను అనుభవించిందని అందుకు నిదర్శనంగా భోగి పండుగను జరుపుకుంటారంటారు. భోగి రోజున కొన్ని పద్ధతులను ఆచరిస్తారు. భోగిరోజు ప్రజలు ఇంద్రుడు, వరుణ దేవుళ్ళను పూజిస్తారు. మేఘాలకు అధిపతి అయిన ఇంద్రుడు వర్షానికి అధిపతి అయిన వరుణుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించి పంటలు సక్రమంగా పొందుతాయని అందుచేత ప్రజలు సుఖశాంతులతో ఉంటారని నమ్మకం. శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని కూడా భోగిరోజున ఎత్తాడని రపతీతి. ఈపండుగ రోజు ఇంతవరకు దక్షిణాయన పుణ్యకాలంలో అనుభవించిన కష్టాలటు , బాధలు , ఇబ్బందులన్నీ కూడా తొలగిపోవాలని ఉత్తరాయణ పుణ్యకాలంలో సుఖశాంతులు కలగాలని కోరుకుంటూ భోగిమంటలు వేస్తారని శాస్త్రాలు చెబుతున్నాయి. భోగి రోజు చిన్నారులకు భోగి పళ్ళుపోసి ఆశీర్వదిస్తారు. ఇంట్లో ఉన్న పాత దుస్తులు , చిరిగిపోయిన వస్తువులు అన్ని కూడా మంటల్లో వేసి తగలబెడతారు. ఈభోగి పండుగ ఈ సంవత్సరం జనవరి 13న వచ్చిందని 14న మకరసంక్రాంతి, దీన్ని పెద్దల పండుగ అని పిలుస్తారు. మూడవరోజు కనుమ పండుగను పశువుల పండుగ అంటారు. ఈ పండుగల్లో ముఖ్యమైనది కొత్త అల్లుళ్ళు, బంధువులు అందరి రాకతో కళకళలాడుతుంటుంది. కావున సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు తమ ఇళ్ళను శుభ్రం చేసుకొని రంగురంగుల రంగవల్లులతో అలంకరించి బంధువులతో ఆనందంగా గడుపుతారు.



## నేటినుంచి తిక్కవరప్పాడులో క్రికెట్ పోటీలు

**వెంకటాచలం,జనవరి12,ప్రభాతవార్త:**నేటినుంచి మండలపరిధిలోని తిక్కవరప్పాడు గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ కొప్పోలు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.13నుంచి 15వరకు క్రికెట్,వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.క్రికెట్‌లో మొదటి బహుమతి 7వేలు,ద్వితీయ బహుమతి4వేలు,వాలీబాల్ మొదటిబహుమతి 5వేలు,ద్వితీయబహుమతి 3వేలు అందజేయనున్నట్లు తెలిపారు.

## నిన్ను నువ్వు నమ్ము నీకు భగవంతుడు అండగా నిలుస్తాడు



**ఉదయగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** శ్రమ నీ ఆయుధమైతే విజయం నీకు బానిస అవుతుంది. ఈ సృష్టిలో ప్రతీది సులువే. అలుపెరగక కార్యదీక్ష బూనినప్పుడు ఏదైనా చేజిక్కించుకోవడం సాధ్యమే. ఓపిక, సమయం, సత్తా, సత్తువ.. యువతకన్నా ఎవరిలో ఎక్కువ. ఈ వనరుల్ని విజయాలుగా మలవడం వీళ్లను మించి ఎవరికి సాధ్యం, ప్రపంచ చరిత్రలో మహా మహులన దగ్గ విజేతలంతా యవ్వనంలోనే కార్యసాధన ఆరంభించారు. ఈ సమయంలో చేష్టలుడిగి కూర్చుంటే, వయసు మీరిన తర్వాత ఏమీ సాధించలేం. ఒక జీవితాన్ని నిలబెట్టేది. పదగొట్టేది ఈ ప్రాయమే. నిన్ను నువ్వు నమ్ము ప్రపంచమే నీ పాదాక్రాంతమవుతుంది. నీపై నీకు నమ్మకం లేనప్పుడు ఆ భగవంతుడు నీకు అండగా నిలవలేడు. జాంబవంతుడు గుర్తు చేశాకే హనుమంతుడికి తన బలమేంటో తెలిసొచ్చింది. ఆ కీర్తనలు చెవిన పడ్డాకే సముద్రాల్ని అవలీలగా దాటాడు. సంజీవని పర్వతాన్ని ఒంటి చేత్తో ఎత్తేశాడు. ఇది కలియుగం. ఇక్కడ ఒక్కో యువకుడు హనుమంతడుడంత బలశాలి. కానీ , మన సత్తా ఏంటో చెప్పడానికి జాంబవంతులెవ్వరూ ఉండరు. ఏదైనా సాదించగలమని ముందు మనమే నమ్మాలి. దానికి తగ్గ పరిస్థితులు సృష్టించుకోవాలి. అపనమ్మకంగా, అన్యమనస్కంగా చేసే ఏ పనిలో విజయం సాధించలేం. సవాళ్లకు ఎదురెళ్లు, గెలిస్తే నాయకుడినవుతావు, ఓడితే ఇతరులకు దారి చూపుతావు. ప్రపంచంలో ఏ గొప్ప విజయము తేలికగా చేజిక్కదు. అడుగడుగునా కష్టాలు చిక్కుముళ్ల కాచుకొని ఉంటాయి. కొండలోయల్లాంటి అవాంతరాలు అడ్డు పడుతుంటాయి. ఆ సవాళ్లకు ఎదురీదాలి. అవసరమైతే దిశ మార్చుకోవాలి, కుదరకపోతే ఒక్కో సారి తలొంచుకోవాలి. సవాళ్లతో పోరాడటం. మాత్రం ఆపొద్దు. రెండు వందల మైళ్ల వేగంతో దూసుకెళ్లే ఇప్పటి బుల్లెట్ ట్రైన్ మార్గం కూడా ఒకప్పుడు దట్టమైన అరణ్యాలతో నిండి ఉండేది. వాటిని చదును చేశాకే పరుగు మొదలైంది. సవాళ్లకు ఎదురెళ్లి కడకు గమ్యం చేరితే విజేత అని నిన్ను లోకం వేనోళ్ల పొగుడుతంది. ఎంచుకొన్న గమ్యం తప్పని తేలితే ఆ అనుభవం ఇతరులకు దిశానిర్దేశం అవుతుంది.

## మెగా రక్తదాన శిబిరం నేడే

**వింజమూరు, జనవరి12,ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో వీరదిమ్మి మనోహర్‌రెడ్డి, బుర్రవంశీరెడ్డి జ్ఞాపకార్థం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూజా డెంటల్ కేర్ ఆధ్వర్యంలో సోమవారం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. రక్తదానం అన్ని దానాల్లో కెల్లా గొప్పదని, ఒకరికి రక్తం దానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసినట్లు అవుతుందన్నారు. రక్తం దానం చేస్తే తిరిగి 48గంటల్లో సమకూరుతుందన్నారు. రోజుకు ఎంతో మంది ప్రమాదాలకు గురై రక్తం కోసం ఇబ్బందిపడుతుంటారని అలాంటి వారికి రక్తాన్ని దానం చేసి వాళ్ళ ప్రాణాన్ని కాపాడినవారవుతారన్నారు. కావున ఉత్సాహవంతులైన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ రక్తాన్ని దానం చేసి పలువురి ప్రాణాలను కాపాడాలని కోరారు.

## బీజేపీ కార్యాలయంలో వివేకానంద జయంతి



**ఉదయగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బాలాజీ నగర్‌లో గల బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఆవుల రోశయ్య యాదవ్ ఆధ్వర్య ంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు రోశయ్య మాట్లాడుతూ అనంతరం వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. వివేకానంద చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ వివేకానందుని స్ఫూర్తిని తీసుకోవాలని నడుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల కార్యదర్శి సలోమి, మండల గౌరవ అధ్యఒఉలు సల్ల సుబ్బరత్నం, ముస్లిం మైనార్టీ మస్తాన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు అనిపించిన మన్నేటి చిన్న కుమారుడు స్నేహల్‌రెడ్డి

**ఉదయగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రెండో కమారుడు స్నేహల్‌రెడ్డి తనతండ్రి ఖర్చులకు ఇచ్చే డబ్బులను దాచుకుని జనవరి 14న తన పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేయాలనే సహృదయంతో ఆదివారం దత్తులూరులోని మదర్ థెరిస్సా చిల్డ్రన్ హోమ్ నందు చిన్నారులతో కలిసి ముందస్తు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులకు కావాల్సి న విద్యాసామాగ్రిని అందజేశారు. అనంతరం చిన్నారులకు భోజనం ఏర్పాటుచేసి, చిన్నారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మన్నేటి స్నేహల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఖర్చులకు ఇచ్చే నగదులో కొంత దాచుకొంటూ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చిల్డ్రన్ హోమ్‌లో పుట్టిన రోజు జరుపుకోవడం, చిన్నారులకు అవసరమైన సామాగ్రిని అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజులలో కూడా తన వంతుగా సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌రెడ్డి, ఖాజా రెడ్డి, గంగాధర్, వెంకటేష్, వెంగలరావు, స్నేహల్ రెడ్డి, స్నేహితులు, మదర్ థెరిస్సా చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల నూతన కమీటి ఏర్పాటు



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ అసోసియేషన్ బుచ్చిరెడ్డిపాళెం శాఖ ఈరోజు సమావేశమై అధ్యక్షులుగా ఎస్ మాల్యాద్రిని అసోసి యేట్ అధ్యక్షులుగా కె .రఘునాదరావుని కార్యదర్శిగా బి.యానాదయ్యను గౌరవాధ్యక్షులుగా పివి రమణ య్య ట్రెజరర్‌గా కే.వేణుగోపాల్ ఉపాధ్యాక్షు లుగా ,టి.శ్రీనివాసన్ ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఆర్ పెంచల నారాయణ,బి రఘునాదరావు, ఏ సుబ్బయ్య, బివి రమణయ్య, మరియు సంయుక్త కార్య దర్శులుగా ఎల్ మల్లికార్జునరావు,ఏ .మస్తాన్‌రావు, వి.రమణ య్య, కె వెంకటేశ్వర్లును ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఏ.రమణయ్య, జిల్లా అధ్యక్షులు గౌస్, శ్రీనాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు వివి శేషు, బుచ్చి మండల యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి హాజరత్‌బాబు, పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెన్ష నర్లకు లైఫ్ సర్టిఫికేట్లు హాజరత్‌బాబుచే ఉచితంగా చేయబడినది.

## సంక్రాంతికి కావలి స్నేహయూత్ విభిన్న కార్యక్రమాలు

## మాజీ సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ కండ్లగుంట



**కావలి, జనవరి12 ప్రభాతవార్త :** కావలి పట్టణ పెద్దపవని బస్టాండ్‌లో స్నేహయూత్ వడ్డిపాళెం ఆధ్వర్యంలో 33 సంవత్సరాలుగా విభిన్నకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ను ఆనందడోలికల్లో ముంచెత్తుతూ ప్రశంశలు అందుకు ంటున్నారని సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు తెలిపారు. సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకుని కళుగోళ శాంభవిమాత అనుగ్రహంతో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కండ్లగుంట ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. స్నేహయూత్ వడ్డిపాళెం 33యేళ్లగా ఎంతో వ్యయప్రయాసలకోర్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కమిటీకి కళుగోళ శాంభవిమాత అనుగ్రహం ఎప్పుడూ ఉండాలని, వారికి శక్తి ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండ్లగుంట చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కమిటి సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

## శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్టట ఆధ్వర్యంలో నగదు పంపిణీ



**ఆత్మకూరు, జనవరి12,ప్రభాతవార్త:**ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల మృతిచెందిన 5మంది కుటుంబాల వారికి శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ , నిత్య అన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున 50వేల రూపాయల నగదును అందజేశారు. సంవత్సరంపైగా ఆత్మకూరు పట్టణంలో మృతిచెందిన ప్రజలకు వారి కర్మకాండల ప్రక్రియకు నిత్యఅన్నదాత , శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యక్రమన్ని నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నానంటూ తమకు అండగా నిలుస్తున్న కంచి పరమేశ్వరరెడ్డికి ఆయా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో వివేకానంద జయంతి వేడుక



**ఇందుకూరుపేట, జనవరి 12, ప్రభాతవార్త :** పినాకిని సత్యాగ్రహ గాంధీఆశ్రమంలో కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం, సర్వమత ప్రార్ధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలు మాల సమర్పించారు. పొనక కనకమ్మ విగ్రహాలకు పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి మాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెఇకా, ఇంగ్లాండులో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి ఎన్నో ఉపన్యాసాలు చేశారు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీణ ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద ఇలాంటి మహోన్నత వ్యక్తులకు గాంధీ ఆశ్రమం తరపున జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మండల అధ్యక్షుడిగా బిజివేముల



**అనంతసాగరం, జనవరి12,ప్రభాతవార్త:**వైసిపి మండల అధ్యక్షుడిగా బిజివేముల అన ంతసాగరం మండలం వైసిపి మండల అధ్యక్షుడిగా బిజివేముల పిచ్చిరెడ్డిని నియ మిస్తూ శనివారం పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు విజివేముల పిచ్చిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి , ఆత్మకూరు నియో జకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ నా యకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినం దుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## కోలహలంగా ముగ్గుల పోటీలు



**సీతారామపురం జనవరి 12 ప్రభాతవార్త** : మండల కేంద్రమైన సీతారామపురంలోని వేణుగోపాలస్వామి గుడి ఆవరణంలో రామిశెట్టి తిరపతయ్య, ఆకుల శ్రీనివాసులుఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకొని ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి సుష్మా 5 వేలు గెలుచుకుంది. రెండో వ బహుమతి అపర్ణకుమారి 3 వేల రూపాయాలు,3 వ బహుమతి నందిని 2 వేల రూపాయాలు గెలుపొందారు.మిగిలిన మహిళలకు కన్సలేషన్ బహుమతులు అందజేశారు. అదే విధంగా ఈ పోటీలు సంక్రాంతికే కాకుండా ప్రతి పండుగకు జరుపుకోవాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ హజరత్‌ఖాజా గరీబ్ నవాజ్ గంధమహోత్సవం





**సంగం జనవరి 12 ప్రభాతవార్త** సంగం మండలంలోని దువ్వూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ మెయినుద్దీన్ చిష్టి హసన్ సంజరీ రహమతుల్లా అలై అజ్మీరి స్వామి వారి గంధమహోత్సవం వేడుకగా జరిగింది. మేళ తాళాల నడుమ గంధ మహోత్సవాన్ని గ్రామంలోని పురవీధులలో ఊరేగింపుగా నిర్వహించారు. గంధం ఆస్థాన ఏ నూరియాకు చేరుకున్న అనంతరం ముస్లీం మత పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గంధమహోత్సవాన్ని తిలకించారు. గంధ మహోత్సవానికి వచ్చిన భక్తులకు గంధాన్ని పంచిపెట్టారు. గంధ మహోత్సవం సందర్భంగా మద్యహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్థాన ఏ నూరియా కమీటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి12 ప్రభాతవార్త** కావలిపట్టణ వైకుంఠపురంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం క్రికెట్ టోర్న మెంట్ ప్రారంభించారు. క్రికెట్ ఆడి అందరిని ఉత్తేజపరి చారు. వైకుంఠపురం యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్క రించారు.

**కెకెఆర్ యూత్ ఆధ్వర్యంలో**...కావలి పట్టణం గుర్రం పెట్రోల్‌బంక్ వెనక కెకెఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యకార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, కాకి ప్రసాద్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి సందర్భంగా వివిధ పోటీలు



**కావలిరూరల్, జనవరి12 ప్రభాతవార్త** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దివి రత్నమ్మ చారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ విశ్రాంత అధ్యాపకులు ఎంవియన్ ప్రసాదరావు సహకారంతో ఆదివారం వ్యాసరచన, డ్రాయింగ్, ముగ్గులపోటీలు, ఫ్యాన్సీడ్రస్, ఎలక్ట్రీషియన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయడం జరిగింది. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, విశ్రాంత బిసిహాస్టల్‌వార్డెన్ షేక్.ఖాదర్‌బాష, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్, దాత ఎంవియన్ ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర మరియు సంయుక్త సేవాసంస్థ ఉపాధ్యాయులు వ్యవహరించడం జరిగింది.

## రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, జనవరి12, ప్రభాతవార్త:** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీయ అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహలతో జరుపుకోవాలని , రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షిం చారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వ దినాలనుపురస్కరించుకొని రాష్ట్రప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నదాలు పాడిపంటలు, భోగభాగ్యాలు, సిరిసంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై భగవంతుని ఆశీస్సులుమెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు ఎస్ఐ సూచనలు



**మర్రిపాడు, జనవరి12, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల ప్రజలకు ఎస్ఐ శ్రీనివాసరావ్ పలు సూ చనలు చేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఎక్కడైన కోడిపందాలు, పేకాట, జూదాలు ఆడినా నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి కోడిపందాలు తదితరాలు నిర్వహింస్తే ఆంధ్రప్రదేశ్ మేమింగ్ యాక్ట్, జంతుహింస నివారణా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిడితే పోలీసులకు 112 కాల్ ద్వారా సమాచారం ఇ వ్వాలన్నారు. ఈసంక్రాంతి సందర్భంగా సెలవులకి ఏదైనా కారణాలతో వేరే ప్రాంతాలకు వెళితే తమ ఇళ్ళలో బంగారు, నగదు తదితరాలను ఉంచరాద న్నా రు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు.

## నాశిరకంగా రోడ్డు పనులు

**మర్రిపాడు, జనవరి12, ప్రభాతవార్త:** మండలంలోని పల్లవోలు నుండి ఎపిల గుంట వరకు వేస్తున్న తారురోడ్డు ప్యాచింగ్ నిర్మాణపనులు నాసిరకంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. గతంలోను కృష్ణారెడ్డి అనే కాంట్రాక్టర్ ఈ రహదారి నిర్మాణ పనులు నాసిరకంగా నిర్మించారని ఆరోపణలు ఉన్నాయని, మళ్ళీ అదే కాంట్రాక్టర్‌కు ఈ రహదారి నిర్మాణ పనులు అప్పగించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి పల్లవోలు నుండి ఏపిలగుంట వరకు జరిగే రోడ్డు నిర్మాణ ప్యాచ్ వర్క్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

## ట్రాఫిక్‌ను పరిశీలించిన ఎస్ఐ జిలాని



**ఆత్మకూరు, జనవరి12, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఎస్ఐ జిలానీ ఆదివారం తమ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా పట్టణంలో పోలీస్‌స్టేషన్ ప్రాంతం నుండి బస్టాండ్ వరకు రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలను తొలగిస్తూ స్వాధీనపరచుకొని వాహనదారులకు హెచ్చరికలు చేశారు. రోడ్డు మీదకు కాకుండా సమీప ఖాళీప్రదేశాల్లో వాహనాలు నిలుపుకోవాలని లేకుంటే వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు.

## బుచ్చి ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ప్రజలందరికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డికి ప్రత్యేకంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్లకి, నాయకులకు అందరికి ప్రత్యేకంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి నుండి ప్రతి ఇంట సిరి సంపదలు పొంగి పొర్లాలని ఆమె ఆకాంక్షించారు.

## లారీ టూవీలర్ ని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి



**దగదర్తి జనవరి 12 దగదర్తి ప్రభాతవార్త** మండల ప్రాంతమైన సున్నబట్టి హైవే వద్ద చిలకలూరి పేట వైపుకి పోతున్న లారీ నెంబర్ 39 గీవి71 55 నెంబర్ గల లారీ ఒక టూవీలర్ ని ఢీకొట్టడంతో టూ వీలర్ పై ఆనంద్ అఖిల్ ప్రయాణిస్తున్నారు ఆనంద్ అనే వ్యక్తి మృతి చెందినాడు ఆనంద్ అల్లూరు మండలం సింగపేట గ్రామానికి చెందిన వారు వయసు 62 అఖిల్ అనే వ్యక్తికి గాయాలైనాయి వయసు 12 వెంటనే పోలీసులు అక్కడికి చేరే అఖిల్ ని వెంటనే హాస్పిటల్కి తరలించినారు లారీని అదుపులోకి తీసుకున్నారు ఎస్సై జాంపని కుమార్ దర్యాప్తు చేస్తున్నారు

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కందుకూరు, జనవరి 12, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయు రారో గ్యాలతో భోగభాగ్యాలతో పాడి పంటలతో సిరి సంపదలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాల నడుమ జరుపుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## వైసీపీ మండల అధ్యక్షుడిగా అనూప్‌రెడ్డి



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** కోవూరు వైసీపీ నూతన మండల పార్టీ అధ్యక్షుడుగా కోవూరుకు చెందిన యువకుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డిని పార్టీ అధిష్టాన వర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఇప్పటివరకు మండల పార్టీ అధ్యక్షుడుగా ఉన్న నలుబోలు సుబ్బారెడ్డి జిల్లా పార్టీ యాక్టివ్ కార్యదర్శిగా ఎంపిక కావడంతో ప్రస్తుతం ఈ పదవి అనూప్‌రెడ్డికి లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్న కుమార్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను అమలు చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సంక్రాంతి సంబరాలు సద్వినియోగం చేసుకోవాలి





**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా మన ఊరు- మన ఆట సంక్రాంతి సంబరాలు అనే కార్యక్రమంలో భాగంగా యువతకు జానా వెంకటేశ్వర్లు గౌడ్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పోతిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ కాలనీల్లో ఆదివారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా గత మూడు సంవత్సరాలుగా ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా ఉపయోగపడతాయన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని కలిగి ఈ పోటీలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఆర్గనైజర్ జానా వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ పోతిరెడ్డిపాలెం గ్రామ స్థాయిలో ఈ పోటీలను గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తూనే ఉన్నామని, యువత కూడా ఈ పోటీలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూనే ఉన్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, అపర్ణ, జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్టీ మెంబర్ స్నేహలతలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం నాలుగు క్రికెట్ పోటీ జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## సంక్రాంతి పండుగ రుచులు

**నెల్లూరు, జనవరి12 ప్రభాతవార్త-విద్య** బృందాలుగా ఏర్పడి రోజుకోఇంటి వద్ద వంటకాల తయారీ .. ఏటా సంక్రాంతికి ఇదే తరహాలో వంటలు.. ఐక్యతను చాటుతున్న మహిళలుపండుగైనా, పబ్బమైనా, బంధువులు వచ్చినా, ఏ చిన్న కార్యక్రమం ఇంట్లో జరుగు తున్నా పండుగకు మార్కెట్లో లభించే పిండి వంటలు కొనుగోలు చేసేందుకు అలవాటు పడిపోయిన రోజులివి. ప్రజల అవసరాల మేరకు కార్పొరేట్ సంస్థలు సైతం పిండివంటల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి అవుట్ లెట్లలో విక్రయించేస్తున్నారు. అయితే సంక్రాంతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పెద్ద పండుగ సంక్రాంతి. పండుగ నెల పట్టా రంటే గతంలో ఏ ఊళ్లో చూసినా తెల్లవారు జామున రోకళ్ల చప్పుళ్లు.. పిండి వంటల ఘుమఘుమలతో గ్రామాలు కళకళలాడేవి. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. మార్కెట్లో లభించే వంటకాలకు డిమాండ్ పెరిగింది. కానీ నేటికీ ఆ ఊరు మహిళలు పండుగ వచ్చిందంటే అంతా ఒక చోట చేరి రోజుకు ఒకరి ఇంటి వద్ద రుచి కరమైన, కమ్మని పిండి వంటలను చేసుకుంటూ సంక్రాంతిని సంబరంగా జరుపుకుంటారు. ఇళ్లల్లో నోరూరించే, ఘుమఘుమ లడ్డూ, అరిసెలు, చెక్కలు, బూందీ లడ్డూ, బూందీ, చక్రాలు, ఇంకా రకరకాల పిండి వంటలు సిద్ధమవుతాయి. నచ్చిన వంటకాలు, నచ్చినట్టు చేసుకుంటే ఆరుచే వేరు కదా అంటారు. అంతే కాకుండా గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పువ్వులు సేకరించి మాలలు కట్టి స్వయంగా దేవతామూర్తులను అలంక రిస్తారు. ఇందులోనూ తమ ఐక్యతను, అంతా ఒకటే అన్న భావనను ప్రస్ఫుటం చేస్తారు. పెద్ద పండుగ అంటే గుర్తుకొచ్చేది ప్రధానంగా పిండివంటలు. తమకు ఉన్నదానిలో వంటకాలు తయారు చేసి నిల్వ చేసుకోవటం, ఇళ్లకు వచ్చిన బంధువులతో సంబరాలు జరుపుకోవటం ఆనవాయితీ. జనవరి ఒకటి తర్వాత మహిళలు బృందాలుగా ఏర్పడి రోజుకు ఒకరి ఇంటి వద్ద రుచికరమైన పిండి వంటలు తయారు చేసుకుంటారు. పనిలో ఒకరికొకరు సాయం అందించుకుం టూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** తెలుగువారి సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజ లందరూ ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిఆకాంక్షిం చారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వ దినాలను పురష్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు, భోగ భాగ్యాలు, సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లివిరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న మంత్రి, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## తెప్పోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన వీబీఆర్



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మైపాడు రోడ్డు, నవాబుపేటలో వెలసియున్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో జరిగే పార్వేట తెప్పోత్సవ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఆదివారం స్థానిక జాఫర్ కాలువ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి స్థానిక కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ నాయకులకు, అధికారులకు పలు సూచనలు అందించారు. ముఖ్యంగా పార్వేట తెప్పోత్సవం జరిగే ప్రాంతాల్లో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. పోలీసు అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాటు చేయాలన్నారు. కాలువ చుట్టు పక్కల ఎలాంటి చెత్తాచెదారాలు లేకుండా తొలగించాలని, విద్యుత్ అంతరాయాలు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని వేమిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సంక్రాంతి కళ్యాణ్, వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు లెక్కల వెంకరెడ్డి, మద్దూరు సుబ్బారావు, మద్దూరు వెంకటేశ్వర్లు, దయాకర్, గున్నం బాల్‌రెడ్డి, గంగాధర్, సిద్ది రమణారెడ్డి, నారాయణరెడ్డి, హబీబ్ ప్రసన్న, శోభన్, శివ, జనసేన నాయకులు యంద్రపల్లి అనుదిప్ రెడ్డి, గుత్తి శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత రాణించాలి

### - ప్రారంభమైన నారాయణాస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** క్రీడల్లో యువత రాణించాలని, తద్వారా మానసిక ఉల్లాసం పొందవచ్చని నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. నరగ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురంలో నారాయణ ప్రీమియల్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథులుగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయ న్నారు. క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారామానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యంతో పాటు, దేహ ధారుడ్యం లభిస్తుందన్నారు. ఇటువంటి క్రీడా పోటీల్లో యువలకులు ఉత్సాహంగా పాల్గొని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రాణించాలని ఆకాంక్షించారు. క్రికెట్ లీగ్ పోటీల నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ 53,54 డివిజన్ల క్లస్టర్ ఇన్‌చార్జ్ జహీర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీలలో 32 టీమ్‌లు పాల్గొనడం అభినందనీయమన్నారు. చివరి రోజు గెలుపొందిన విజేతలకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నా రాయణ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వారు తెలి పారు. ఈ పోటీలను53, 54 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు కలిసి సమిష్టిగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జమిర్ క్లస్టర్ ఇన్‌చార్జీలు సత్య నాగేశ్వరరావు, కువ్వరపు బాలాజీ, శైలజ అధ్యక్షులు షాహిద్, పెంచలయ్య చౌదరి, సుధాకర్‌రెడ్డి, జనసేన నాయకులు ఆలియా, సుల్తాన్, 53,54 డివిజన్ నాయకులు మూలం భాస్కర్, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## సందడే సందడి.. సంక్రాంతి సందడి .. కోలాహలంగా కొనుగోళ్లు

### .. కిక్కిరిసిన నెల్లూరు రోడ్లు









**నెల్లూరు క్రైమ్ జనవరి 12, ప్రభాతవార్త :** ఆంధ్రుల పెద్ద పండుగ సంక్రాంతికి నెల్లూరు ముస్తాబైంది. నెల్లూరు నగరంలో ఆదివారం ఎటు చూసినా పండగ కొనుగోళ్లతో సందడి వాతావరణం నెలకొంది. వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. పూల మార్కెట్ వద్ద కొనుగోలుదారులతో రద్దీ వాతావరణం కనిపించింది. భోగినాడు భోగి మంటలు వేసేందుకు తాటాకుల కొనుగోళ్లపై చిన్న పెద్ద తీవ్ర ఆసక్తి కనపరిచారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గ్రామాల నుండి తాటాకులు తీసుకువచ్చి అమ్మకాలు నిర్వహించేవారు. ఒంగోలు చేసే వారితో మంచి ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారందరూ సంక్రాంతికి ఇళ్లకు రావడంతో జిల్లా కేంద్రంలో పాటు గ్రామాల్లోనూ సంక్రాంతి వాతావరణం నెలకొందినగరంలో రద్దీ సంక్రాంతి కొనుగోలుదారులతో నెల్లూరు నగరంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరంలోని ప్రతి చోటా కూడా వాహనాలు బారులు తీరి కనిపించాయి. మరి ముఖ్యంగా గాంధీ బొమ్మ, వి ఆర్ సి కూడలి, మద్రాస్ బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలతో పాటు మినీ బైపాస్ రోడ్డు లోను ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డుపై క్రయాలు జరిపే హాకరుల వద్ద ఉన్న వస్తువులను కొనుగోలు చేసేందుకు సామాన్యులు ఆసక్తి చూపించడమే ట్రాఫిక్ అవరోధానికి అంతరాయంగా పరిణమించింది. ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది.